13437

[illegible]

[illegible]

ఇట్లు,

దార్ల-శాంతాచార్యులు.

కోలా అప్పలనరసింహులు.

		రూ	అ	పై	
1	బ్రహ్మశ్రీ, గంగలకుర్తి స్వామిగారు.—	3	0	0	కాపవరం
2	,, దేవాదుల వీరేశత్తుగారు—	2	0	0	విశాఖపట్నం.
3	,, దేవాదుల గురాచార్యులుగారు.	2	0	0	విశాఖపట్నం.
4	,, దేవాదుల బసవలింగంగారు	2	0	0	మ: వెడివాడ.
5	,, కోమ్మాజ వీర్నగారు	1	0	0	కోరుకొండ.
6	,, ఉప్పలగుప్తపు భద్రయ్యగారు	1	0	0	శ్రీరంగపట్నం.
7	,, దేవాదుల సోగయ్యగారు	1	0	0	మహేంద్రవాడ
8	,, దార్ల గంగాధరాచార్యులుగారు	1	0	0	రాజమహేంద్రవరం
9	,, దేవు లింగమూర్తి గారు	0	4	0	రాజమహేంద్రవరం
10	,, పిరవిల్లి మల్లయ్యగారు	0	4	0	రాజమండ్రి.

యామినీ పూర్ణతిలకవిలాసమను బిల్హణనాటకము.

ఇది వర్తమానపు వాచకుల స్థితిగతులకు ఉచ్యముగనుండునట్టుల బ్రహ్మశ్రీ దార్ల శాంతాచార్యులుగారిచే రచియింపఁబడిన శృంగార రసప్రాధాన్యముగు 5 అంకముల నాటకము యామినీపూర్ణతిలక దీనాలాపము బిల్హణునియొక్క వలపు, వీరసేనుని ధైర్య పావనము, కేశవగణుల స్నేహపాత్రము కదుశ్లాఘనీయములని యిచట వర్ణించుట యతి శయోక్తి గానుండును కావున చదివి తీరవలెను.

దీనిమూల్యము—0—8—0 మాత్రమే?

వలయువారు కోలా అప్పలనరసింహులు బ్రదర్సు—

కమీషన్ ఏజంట్సు, బుక్కుసెల్లర్సు రాజమండ్రి.

శ్రీ

ఉమామహేశ్వరశతకము.

ఇది

శ్రీవిశ్వకర్మకులోద్భవులును, శివభక్తాగ్రేసరులగు

బ్రహ్మశ్రీ దేవాముల పెద్దనాఖ్యకవి

విరచితము.

రాజమహేంద్రవరపు మిషన్ బాలికా పాఠశాలోపాధ్యాయులగు

దార్ల కొండాచార్యులవారి యాజ్ఞానుసారంబుగా

కోలా అప్పలనరసింహులు
సోదరులవారిచే

శ్రీ విద్యానిలయ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

రాజమహేంద్రవరము.

1910.

కాపీరైట్

వెల రు 0—1—0.

శ్రీ ఉమామహేశ్వర శతకము.

శా॥ శ్రీగౌరీపతి మీపదాంబుజములన్ * చిత్తంబులో నిల్పి స
ద్భోగీంద్రాభరణా శరణ్య యనుచున్ * బొల్పొంద మీ సత్కథల్
శ్రీ గావించు నటంచు వేడ్క మదిలో * జెన్నొందగా బద్యముల్
ప్రాగల్భ్యంబుగ జెప్పి మీ ముక్కృతిచే * ప్రార్థించెదన్ శంకరా॥ 1

పంచచామరములు.

ముఖేభవక్త్రు నిన్ భజించి * మాలికావిధంబునీ
పదారవిందభక్తిచేత * బంచచామరంబులన్
సుధీజనంబులెల్ల మెచ్చ * సొంపుగుల్క జెప్పెదన్
మదిన్ దయారసంబు జూపు * మాయుమామహేశ్వరా॥ 2
కరంబునందు పీఠొప్పు * కంబునక్షమాలయున్
ధరించి జిహ్వయందు వాణి * తాండవింప జేసియా
చరించి సూక్తిరీతి జేయు * దాతవంచు మిమ్ము నే
స్మరింతు గాచి రక్ష జేయు * మాయుమామహేశ్వరా॥ 3
వితవ్వృత్తిగొలుచుత్క * వీక్షజంబునాద్యులన్
మవంబునం భజింతు దుష్ట * మార్గుఁడలంచ కే
యమానమైన వంశకర్త * లంచరిష్టలంచి నిన్
మనంబునందు గొల్తుగావు * మాయుమామహేశ్వరా. 4
శరంబు భూసురాదివర్ణ * శాస్త్రవాసమైనప
త్పురంబునంగ నొప్పుచుండి * పుణ్యమైనసర్వలో
నిరంతరంబు బంధుకోటి * నెమ్మనుండి మీకథల్
స్మరింపబుద్ధిపుట్టె కావు * మాయుమామహేశ్వరా. 5
అనాదిసిద్ధమైనసర్వ * నాదిశక్తులైనయా
పినాకిశక్తి కాంబదుగ్ర * భీమపెద్దమాంబయున్

ఘనంబులౌ దవెలినావు * కాలకంఠనన్ను బ
మనంబునందుగొల్తుగావు * మాయుమామహేశ్వరా. [illegible]
ధరిత్రియందుగౌరిబోలు * తన్వినచ్యుతాంబికన్
వరించినట్టిభర్తవీర * వర్యుడట్టివీరికిన్
వరాగ్రగణ్యువిశ్వకర్మ * వంశుపెద్దనాఖ్యుడన్
స్మరించిమిమ్ముగొల్తుగావు * మాయుమామహేశ్వరా. [illegible]
కవిత్వమాంధ్రలక్షణంబు * కర్తకర్మసంస్కృతుల్
పవిత్రశబ్దశాస్త్రపద్య * భంగినేనెఱుంగనీ
భవాబ్ధిదాటమిమ్ముగొల్చి * పద్యముల్ రచించితిన్
భవత్కృపారసంబుజూప * మాయుమామహేశ్వరా. [illegible]
గురూపదేశమంతలేక * గూర్చరావుశబ్దముల్
తరంబుగాదుశబ్దజాల * తారతమ్యమంతయున్
తిరంబుగాసుశబ్దభంగి * తీర్పుజేసిబ్రోవుమీ
స్మరింతునీకటాక్షముంచు * మాయుమామహేశ్వరా. 9
సదాశివాయటంచుమిమ్ము * సన్నుతించిపద్యముల్
ముదంబుతోడజెప్పుచుంటి * ముందుప్రాసవళ్లరా
కుదర్చవిన్నవారలెల్ల * కోపగించకుండనీ
మదిన్దయారసంబుజూపు * మాయుమామహేశ్వరా. 10
గురుండవంచుగొల్తునేను * గూర్చుయీకవిత్వమున్ ।
ధరిత్రియందువృద్ధిబొంది * ధర్మమార్గమొందుచున్ ।
స్థిరంబుగాజరించురీతి * జేయుచంద్రశేఖరా ।
స్మరింతుమిమ్మునన్నుగావు * మాయుమామహేశ్వరా ॥ 11
శరీరమెన్నతేరుబుద్ధి * సాదినందుబూన్చినిన్ ।
తురంగమింద్రియంబులందు * దుష్టవిద్యచక్రముల్ ।
తెరంగుదప్పకుండనన్ను * దీయుచిత్తశిక్షనిన్ ।
స్థిరంబుగానునిల్పిగావు * శ్రీయుమామహేశ్వరా ॥ 12
ధరాధరేంద్రపట్టిమాకు * తల్లినీవుతండ్రిగా ।
చిరంబుగామనిందలంచి * దీనతన్నుతించితిన్ ।

జరాదిమృత్యుశత్రుబాధ * సంహరించికాసను ।
స్థిరంపుభూతినియ్యవయ్య * శ్రీయుమామహేశ్వరా ॥ 13

సదామిమున్ భజించినట్టి * సజ్జనాళికిప్పుడున్ ।
పదారువన్నెపైడిపంట * బాలికాళిబాలురన్ ।
ముదంబుతో నొసంగివారి * మున్నుబ్రోచినావునీ
మదిన్ దయారసంబుజూపు * మాయుమామహేశ్వరా. 14

గదాధరాదిశేషులకు * గాత్రివధారుణీశ్రుతుల్
విభుండుపంకజాసనుండు * వీణతోడగూడియా
మదించినట్టిమూడువిఘ్ను * మంటగాల్చినట్టినిన
స్మరించియపాపరాశిగాల్చు * మాయుమామహేశ్వరా. 15

శతంబుమీపదంబునమ్మి * సన్నుతింతుభక్తిమై
వ్రతంబులందుపంచపర్వ * వాసరంబులందునే
మితంబులేకనిన్ స్మరింతు * మిత్రపుత్రకాసనా
మదిన్ దయారసంబుజూపు * మాయుమామహేశ్వరా. 16

వరాలుమూటగట్టిమంచి * వాజిరాజిగూర్పస
త్కరీంద్రపట్టసుందరీస * ధంబులన్ భటాళిన్
ధరాధిపత్యమున్నొసంగ * దాతవంచునిన్నునే
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా. 17

ధరామరుండుబ్రాహ్మణాప * తంత్రమందుచిక్కినన్
పరాకునన్వధించిబిల్వ * పత్రమిచ్చినీలిన్
పరేతరాజుపట్టకుండ * వాపివాసిగాచిసు
స్థిరంపులోకమిచ్చినావు * శ్రీయుమామహేశ్వరా. 18

సమీరవారిపద్మతారక * చంద్రవహ్నిపుష్కర
క్షమాతలాద్యశేషసృష్టి * జాలమోలిరీలన
ప్రమూర్తులై జగంబులన్ని * సన్నుతింపబ్రోచితో
యుమాసమేతనన్నుగావుమా * యుమామహేశ్వరా. 19

పురాదరుండుబంపగాను * పొంగిచిల్కనెక్కితా
మరుండుపుష్పటమ్ములేయ * మగ్గజేసివానిసు

స్థిరంబుగానసంగునట్లు * శిక్షజేసినట్టినిన్
స్మరింతువేగనన్నుగావు * మాయుమామహేశ్వరా. 20
కిరీటివారిజోదరుండు * కేవలంపుమీకథల్ ।
నిరంతరంబుసన్నుతించి * నెమ్మినస్త్రకోర్కెచే ।
వరంబుగోరవేడ్కవారి * వాంఛదీర్చినట్టినిన్ ।
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా ॥ 21
త్రినేత్రపార్వతీశశర్వ * శ్రీగిరీశశంకరా
ధనేశమిత్రనీలకంఠ * పర్వకాంతకాలస
న్మునీంద్రచిత్తపద్మభృంగ * ముక్తిదాయకాసదా
మనంబునందునిల్పియుండు * మాయుమామహేశ్వరా. 22
ధరిత్రియందుబుట్టినిన్ను * దల్చనట్టివాడువా
నరుండుయోగ్యజన్ములెల్ల * నాగభూషనిన్నుసం
స్మరింతుసంతతంబుపూజ * సల్పిముక్తులైరిన
న్భరించిప్రేమజూపుగావు * మాయుమామహేశ్వరా. 23
సదాబుషుల్ సురేంద్రబ్రహ్మ * స్వాంతమందువాసమై
సుధర్మనంకుశధ్వజాది * శుద్ధలాంచనాంఘ్రులన్
యుదారతంగజేంద్రవంద్య * దుంచెనేత్రకంజముల్
మదిందలంచిగొల్తుగావు * మాయుమామహేశ్వరా. 24
జగంబునందుయజ్ఞకర్త * శంభుడంచుదోచమిన్
ఖగధ్వజాస్త్రమిమ్ముబిల్వ * కిన్మఖంబుజేసినన్
పగన్వధింపబూనివీర * భద్రమూర్తివైతలన్
పగిల్చిదక్షుజావికావ * వాయుమామహేశ్వరా. 25
గజాసురారివిశ్వనాథ * కాంతుసంహరాశివా
భుజంగభూషమేరుధన్వ * భూతనాథశంకరా
భజింతునోవృషాంకయీశ * భక్తలోకరక్షణా
నిజంబుగానుగొల్తునయ్య * నిన్నుమామహేశ్వరా. 26
రవీందువహ్నినేత్రశంక * రాసురేంద్రవందితా
శివామునీంద్రసేవ్యభర్గ * శ్రీగిరీశశర్వనిన్

భవాయటంచువిష్ణువల్ల * భాయటంచుగొల్చెదన్
కవిప్రసన్నలోకనాయ * కావుమామహేశ్వరా. 27

గిరీశభర్గశూలపాణి * కీరవాహనాంతకా
హిరణ్యశైలచాపశర్వ * యీశశుద్ధవిగ్రహా
హారాయటంచుభక్తపాప * హాయటంచునిన్నుడన్
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా. 28

దశాననుండువెండికొండ * ధైర్యమూనియెత్తినన్
స్మశానవాసకాంతమౌని * సంతతంబువానికిన్
వశీకృతుండవైతివయ్య * వారిజాక్షమిత్రమా
దశామహత్త్వమీయవేస * దాయుమామహేశ్వరా.

తృణంబుగానుభూమిశైల * తిర్యగాదులున్నదుల్
ఫణాగ్రమందునుంచినట్టి * పన్నగంబువింటికిన్
గుణంబుజేసినారుమీరు * కొత్తచింతయేదయా
గణింపనావశంబుగాదు * గావుమామహేశ్వరా. 30

యురంబునన్కపాలమాల * యూరువందుగౌరియున్
శిరంబునందుగంగయుండు * శేఖరామహాత్మని
కరంబులందుజింకనాగ * కంకణంబుదాల్చితా
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా. 31

పరాకుమానిచిత్తగించు * భక్తపాలనిత్యమున్
వరాలుపేదిరిక్తివాని * వాంఛలెల్లదీర్చుసు
స్థిరంబుగానుబాలుడంట * దిగ్గ్రకాలముంటివే
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా. 32

తరంబెవీరికథల్ మహింప * తాపసేంద్రముఖ్యులున్
వరాంబుజేక్షణుండుబ్రహ్మ * వాసవాదిదేవతల్
శిరస్సహస్రమున్నయట్టి * శేషుకైనశక్యమే
స్మరింతుమిమ్మునన్నుగావు * మాయుమామహేశ్వరా॥ 33

ధరామరస్వరూపమొంది * తాటికోటకంగునన్
స్మరారియుండ్రనాతిగూడి * మత్స్యభాండమందునన్

వరంబులియ్యనిల్చినావు * వారణాసియందునన్
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా॥ 34

పురాకృతంబుకప్పుడెంత * పుణ్యమూర్తి కేనియున్
పరాభవంబునొందజేయు * పాపచింతకల్గినన్
వరంబులందనిన్నుగొల్చి * వాచంతోడ నెప్పుడున్
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా. 35

నతంబునున్నకృతుండుమిమ్ము * సన్నుతించిభక్తితో
మితంబులేనిపూజచేసి * మీవరంబువేడినన్
కృతాంతదండలబ్ధమైన * కీడుజెందడెప్పుడున్
ముదిందలంచికొల్తుగావు * మాయుమామహేశ్వరా. 36

పినాకపాణినీలకంఠ * భీమదేవవందితా
ధనంజయుండుపంగికైయు * దారతన్ శపించినన్
వనంబునందుఃకింకమాని * వానిక స్త్రమిచ్చివే
మనంబునందునిల్చికావు * మాయుమామహేశ్వరా 37

శరీరమస్థిరంబునస్తు * జాలరింతవారుకో
పురంబుయింద్రజాలమిందు * పొందలేక పుణ్యముల్
పరంబుగల్గుమీమపాద * పద్మసేవ జేసినన్
స్మరింతుమోక్షమిచ్చికావు * మాయుమామహేశ్వరా. 38

క్షితిన్విటస్వరూపమొంది * సింహపట్టణేశుడన్
ప్రతిజ్ఞమానిబూనినాని * భార్యవేడనిచ్చినా
సతిన్దయార్ద్రదృష్టిజూచి * శంకబాల్పెసదా
వ్రతస్థుముక్తిచేసికావ * మాయుమామహేశ్వరా. 39

ధరిత్రినిందపాతకుండు * శైవ్యమూనికాశిలో
స్మరించిమిమ్మునాశ్రయించి * మాణంబునొందినన్
శరీరపాపజాలమెల్ల * సుక్షయంబుజేయువే
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా. 40

దివతుపాబ్దమాసపక్ష * దివ్యకాలవృత్తులు
రవీందుతారకాగ్రహంబ * రంబులగ్రజాప్తులున్

భువిన్దిగంగ్నివాయువారి * ముక్తి వేదశాస్త్రముల్
భవాసమస్తమీవెలోక * పాయుమామహేశ్వరా. 41
దశావమున్వధించిపాప * తంత్రమార్వరాముడా
నిశాచరానుజన్ముతోడ * నెమ్మిగూడిభక్తితో
కృశానునేత్రమిమ్మునిల్ప * కీడువాపిగావవే
నిశాధినాథమౌళిగొల్తు * నిత్యుమామహేశ్వరా. 42
చతుర్యుగంబులందుమీరు * శాంభవీసమేతులై
ప్రతిజ్ఞబూనిసర్వలోక * పాలనంబు చేతమీ
వ్రతంబుదప్పకుండభక్త * వర్గమేలినావుసం
మతంబుగానునన్నుగావు * మాయుమామహేశ్వరా. 43
కుటీరమందుసంతతంబు * కోర్కెలూరమీకథల్
పటూక్తిచేతజెప్పబుద్ధి * పన్నుగాంగబుట్టినన్
జటాధరాయటంచునిమ్ము * సన్నుతింతునెవ్వనీ
కటాక్షమంచులోకనాథ * కాయుమామహేశ్వరా. 44
కిరాతకాంతవేషమూని * కేలబట్టిబట్టియా
కురంగనేత్రకౌగిలివ్వ * కోర్కెలెల్లజెప్పమేల్
పరాలుగంధవారిగుప్ప * సంతసంబునొందితౌ
స్మరింతునిమ్మునన్నుగావు * మాయుమామహేశ్వరా. 45
కపాలధారిమిమ్ముగూర్చి * గౌరిభక్తితోడదా
తపంబుజేసెబాధకోర్చి * నానబ్రాహ్మవాణిప్తె
జపంబుసిద్ధిబొందజేసి * శాంభవిన్వరించవా
కపర్దిగావులోకనాథ * కాయుమామహేశ్వరా. 46
హిమాచలేంద్రుపట్టిపెండ్లి * యాప్తితంబునాడగా
క్షమాతలంబునందునున్న * జంగమాదులున్ సురల్
రమాదినాముబ్రహ్మలున్గను * రాళిలీలతోడరా
యయుమాసమేతులైతిరయ్యో * బ్రోయుమామహేశ్వరా. 47
శరీరమర్థమంబకిచ్చి * శంక లేక నెప్పుడున్
శిరంబునందుగంగనుంచి * చిద్విలాసివైపర

స్ఫురంబు శౌర్యపోటులాడ * శాంతవృత్తిఁ గీర్తితో
స్మరింతు మిమ్ము నన్నుఁ గావు * మా యుమామహేశ్వరా. 48
కటాక్షముం బరోపలక్ష్మ్ము * కాళికాంబ కోపనన్
పటీరహారశారదాభ్ర * పారదాభ్ర దేహ నీ
పటంబు నిక్కటంబటంచు * భావమందు నా డుసొం
పుటంచు మ్రొల్తుఁ గావు శర్వ * మా యుమామహేశ్వరా. 49
సురాసురుల్ మహార్ణవంబు * శూరులై మథింపగా
భరంబునన్ విషంబు బుట్టె * బాధపెట్టె నందరిన్
సిరించి శోకయుక్తగుంపు * వేగిరింపవా నినున్
హరించి లోకమేలినావ * యా యుమామహేశ్వరా. 50
క్షమాతలంబునందు దేవ * సంభ్రమంబు గల్గియా
కుమారరూపమొంది * దుష్టఘోరతారకాసురున్
యమాలయంబు కేగఁ జేసి * యన్నిలోకమంతయున్
యుమాసమేత కాచినావు * యో యుమామహేశ్వరా. 51
నమో గిరీశ దేవదేవ * నాగచర్మధారణా
నమో భవామృతంపమిత్రి * నారదాదివందితా
నమో భుజంగభూషలోక * నాయకా సదాశివా
నమో నమః శివాయ కావు * నన్ను మా యుమామహేశ్వరా. 52
నమో నమో యటంచు మ్రొల్తు * నాగకంకణా శివా
నమో యటంచు సంస్తుతింతు * నందివాహశంకరా
నమో యటంచు సన్నుతింతు * నాకవాసవందితా
నమో యటంచు మ్రొల్తుఁ గావు * నన్ను మా యుమామహేశ్వరా. 53
కరంబునన్ త్రిశూలమూంచి * కష్టదుందురక్షసున్
పరల్పి రూపుమాపినట్టి * పుష్పబాణమున్మనన్
నిరంతరంబు బ్రోచు తల్లి * నీకు వామదేవ మా
స్మరింతు మిమ్ము నన్నుఁ గావు * మా యుమామహేశ్వరా. 54
గురుండవీవె శబ్దగండి * కోమలాదినమీశ్వరా

వరంబులీవె బంధుమిత్ర * వర్గమీవె సత్యముల్
పరంబునీవె నన్నుబ్రోవ * భర్తవీవె పండుగల్
శిరుల్ మహోన్నతంబులీవె * శ్రీయుమామహేశ్వరా. 55

చిదంబరేశ పాపనాశ * శ్రీనివాసపూజితా
భుదేంద్రవంద్య పార్వతీశ * పూర్వదేవశిక్షకా
విధాత్రువాణిసన్నుతాంఘ్రి * వీరతారకాసురున్
వధించినట్లు పాపమాన్ప * వేయుమామహేశ్వరా. 56

ధరాధరేంద్రపుత్రి భృంగి * తాపసేంద్రశౌనకున్
పురంధరుండు కార్తికేయు * పూర్వేకదంతుడున్
విరించి నందికేశ్వరుండు * నీశిమస్తపీఠిన్
స్థిరంబు వెండికొండనుండు * శ్రీయుమామహేశ్వరా. 57

కృపాలవాలశూలపాణి * కృత్తివాసశంకరా
ఉపేంద్రవంద్య పావకాక్ష * యుమామహేశ్వరిన్
అపాంగదృష్టిపాత్రజేసి * యోగ్యభక్తుగానవే
కపాలమాల భక్తపాల * కావుమామహేశ్వరా. 58

ప్రధానమూర్తి నీవెయంచు * ప్రస్తుతించి పొగడగా
సుధారసంబు గ్రోలబుద్ధి * జొక్కియున్నదయ్యెదో
బుధేంద్రమోదపదంబు గొల్చి * పూజజేతు నిత్యము
వ్యథంబు జిత్తగించి బ్రోవ * వేయుమామహేశ్వరా. 59

పురాతినుండ వంచు విష్ణు * పూజచేసె పాదముల్
పరాత్పరుండ వంచు బ్రహ్మ * ప్రస్తుతించె మోక్షకల్
పురాంతకుండ వంచు గొల్చి * పూజ్యదానము వింశతిన్
స్మరింతు మిమ్ము నన్ను గావు * మాయుమామహేశ్వరా. 60

కరేంద్రరక్షమిత్రనాగ * కంకణా శివప్రియా
పురారి నాగచర్మధారి * భూతనాథశంకరా
సురారిరాజరాజమిత్ర * తాపసేంద్రసంస్తుతా
స్మరింతు మిమ్ము నన్ను గావు * మాయుమామహేశ్వరా. 61

నిరంతరంబు గొల్చుబుద్ధి * నీదుకీర్తనాసుధన్

తరించబుద్ధిమిమ్ముగొల్చె * దన్ త్రికాలమందునన్
భరింపనాశకంబుగాదు * పాపజాలమంతయున్
వరంబులిచ్చినన్నుగావు * మాయుమామహేశ్వరా. 62
వరంబులిచ్చిబ్రోచినారు * వాసవాదిదివ్యులన్
శరీరమందునుంచినారు * శాంభవిన్ ముదంబుతో
శిరంబునందుదాల్చినారు * శేషభూషగంగనన్
స్మరింతుమిమ్మునన్నుగావు * మాయుమామహేశ్వరా. 63
వరంబువేడుకొందునిమ్ము * వామదేవపాపము
త్వరించమిమ్మునన్నుతింతు * తప్పులొప్పులున్ననా
దరించియున్ క్షమించికాచి * ధర్మమూర్తిబ్రోవనే
స్మరింతుభక్తపాలనిన్ను * మాయుమామహేశ్వరా. 64
మనంబునందుపూజజేతు * నానివృత్తిపదంబుగా
దినంబుమిమ్మునన్నుతింతు * దీనభక్తపోషకా
ఘనుండవంచుబ్రస్తుతింతు * కాలమృత్యుసంహరా
మనంబునందునన్నుగావు * మాయుమామహేశ్వరా. 65
కురంగపాణిమీపదంబు * నెల్లబుద్ధినిత్యమున్
కరంబుబిల్వపత్రపుష్ప * గంధధూపదీపముల్
హరాయటంచుబ్రసన్న * మారగింపజేసినన్
స్మరించనావకంబెకావు * మాయుమామహేశ్వరా. 66
పురారిదిక్పృత్తిచేలదారి * భూతనాథసూర్యసోమ
సురారినాథనాగభూష * సూర్యకోటిదీప్తనీ
కరంబునన్ త్రిశూలముండి * గాఢమైనపాపముల్
హరించిరక్షజేసికావు * మాయుమామహేశ్వరా. 67
మదంబునీపదంబుగొల్తు * మంజుభాషిణీమనో
ముదంబునొందినాదరించు * మ్రొక్కినన్నుతింతునో
కదంబవాసిర్గైనయట్టి * కాళికాసమేతులై
మనిందయారసంబుజూపు * మాయుమామహేశ్వరా. 68
పురారిఅంధకాసురారి * పూర్వదేవతాంతకా

కరీంద్రచర్మధారిభర్గ * కంతుసంహారాహరా
శరీరసీమశత్రుబాధ * సంహరించుమీభవా
స్మరింతుమిమ్మునన్నుగావు * మాయుమామహేశ్వరా. 69
విరించిశారదన్ భజింతు * విష్ణులక్ష్మిగొల్తుదన్
స్మరింతుభద్రకాళినాథు * సన్నుతింతుగౌరినిన్
పరాత్పరుండవంచుమిమ్ము * బ్రస్తుతింతునిత్యమున్
స్మరింతుమావరించికావు * మాయుమామహేశ్వరా. 70
చరస్థిరస్వరూపమౌచు * జంతుజాలమంతయున్
ధరించియున్నభూమిదేవి * బట్టిగారవంబునన్
స్థిరంబుగారథంబుజేసి * ధీరవృత్తినెక్కగా
స్మరింతుగాచిరక్షజేయు * మాయుమామహేశ్వరా. 71
దివానిశేశులై వెలుంగు * దివ్యసూర్యులైనయా
రవీందులన్ రథాంగరాజి * రమ్యరీతిజేసి తా
ధవాంబురాశినీదుశక్తి * పాపనాశజాయవే
శివామహేశనన్నుగావు * శ్రీయుమామహేశ్వరా. 72
గజేంద్రముఖ్యభక్తలోలు * కంజనేత్రుబెంచియున్
భుజంగశాయిచేనసోము * భక్తిముక్తిదాయకున్
నిజాశుగంబుగాధరించి * సర్వలోకమేలగా
నిజంబుగానుబ్రోవుమెల్లు* నిన్నుమామహేశ్వరా. 73
విధాతవిశ్వసృష్టికర్త * దేవమూర్తిపంకజన్
విధించినారుతేమనోల * నీరసాదివృత్తిచే
బుధేంద్రపక్షమీపదంబు * పొందుగానుగొల్తుదన్
మది దయారసంబుజూపు * మాయుమామహేశ్వరా. 74
ధనాదిలోకజాలమంత * తాధరించియుక్తులన్
గిరీంద్రరాజమైవెలింగి * కిన్నరేంద్రవిఘ్నలన్
ధరించియున్నకాంచనాద్రి * బట్టివిల్లువేయువిన్
స్మరింతురక్షజేసికావు * మాయుమామహేశ్వరా. 75
విరించివక్త్రజాతమయిన * వేదజాలమంతయున్

తురంగరీతిఁ జేసి తేరు * నొంగిలి భజించిరా
పురాసురాళిఁ బట్టియాజి * భూతిజేయునిన్ను నే
స్మరింతుఁ గాచి రక్షఁ జేయు * కాయుమామహేశ్వరా. 76

ధరాధరేంద్రు వీటనక్ర * తారహారశుభ్రకా
వరాజమాక్షికంబులున్న * వార్ధిఁ బట్టి తూణముల్
శిరంబుగాను జేసినావు * దేవముఖ్యసేవితా
స్మరింతు మిమ్ము నన్ను గావు * కాయుమామహేశ్వరా. 77

దివౌకసుల్ నిరంతరంబు * తీర్థసేవ జేసినన్
భరంబు నొందకుండ జేయు * పాపహారిగంగనున్
ధునిన్ స్రవింపఁ జేసినట్టి * పుణ్యమూర్తి మిమ్ము నే
శివా నుతింతు నన్ను గావు * కాయుమామహేశ్వర 78

కులామ్నాయహీనుండు భక్త * లోకమీపదాంబుజం
బులందు బుద్ధి నిల్పి గొల్వ * పూజ్యుఁడైన భక్తసిన్
ఛలంబునన్ వారించకుండ * శాసనంబు జేయువా.
మలాపహారి నన్ను గావు * కాయుమామహేశ్వరా. 79

దినంబు గొల్తు నన్నపూర్ణ * దేవి విశ్వనాథులన్
మనంబు నెంతు వారణాసి * మాన్య గొల్తు భైరవున్
ఘనంబుగా భజింతు కాశి * ఘట్టమందు గంగనున్
ఘనుండ కావు లోకనాయ * కాయుమామహేశ్వరా. 80

కపర్దిలోకకర్తవైన * కంజమిత్రిసోమపా ।
త్రస్యపీఠజన్మలక్ష్మిరీతి * కీర్తిఁ జేతఁ జేసియున్ ।
ప్రపంచగోళముల్ గ్రసిల్ల * బ్రిస్తుతించ బ్రోవవా ।
కపాలమాలలోకనాయ * కాయుమామహేశ్వరా ॥ 81

పరంబుగల్గ గొల్తు కోటి * పల్లసోమలింగమా ।
వరంబు నే నుగొల్తు పంచ * దారధర్మలింగమా ।
శరణ్య కాశిరక్ష సేయు * సాంబరామలింగమా ।
స్మరింతు మిమ్ము నన్ను గావు * కాయుమామహేశ్వరా ॥ 82

[illegible]సుభానుఁ డింపు రాహు * ఘోరకేతుభార్గవున్ ।

స్థిరుండుభూసుతుండుబ్రాము * సేన్యమైనగాత్రపాముల్ ।
శరీరపీడజేయకుండ * శాసనంబుజేయుమీ ।
స్మరింతుగాచిరత్నజేయు * మాయుమామహేశ్వరా ॥ 83

పురాధనుండుకాలుఁద్రొక్కి * పుణ్యవార్ధిసాధుడున్ ।
సురారిరాజరాజుగాద్పు * శూలినీపదంబులన్ ।
నిరంతరంబుసన్నుతించి * నిమ్మదిక్కు లేలరా ।
స్మరింతుగాచిరత్నజేయు * మాయుమామహేశ్వరా । 84

సమీరణాశభూషబాల * చంద్రశేఖరాఖ్యునిన్ ।
శమీసుఁడైనతొండదాస * శాంతధైర్యసన్మతిన్ ।
కుమారుకూరజేసిపెట్ట * గొక్కవారికియ్యవే ।
రమాప్రసన్ననన్నుగావ * రాయుమామహేశ్వరా ॥

పురంబునందుదుష్టకృత్య * పూరుఁడైనచిక్కుఁడున్ ।
విరక్తినొందిమిమ్ముఁగొల్చి * వీరశైవుఁడైతుదన్ ।
శిరంబుఁద్రుంచబడ్డవాని * శీఘ్రముక్తిఁజేయవే
స్మరింతుగాచిరత్నజేయు * మాయుమామహేశ్వరా. 84

కిరాతబోయకన్నఁడన్న * కేవలంపుభక్తుఁడున్
శరంబుసంతనిల్లమాంస * ఖండమిష్యపేయమున్
నిరంతరంబువారగింప * నెమ్మిఁజేయఁబ్రోవవే
స్మరింతుగాచిరత్నజేయు * మాయుమామహేశ్వరా. 87

మొరాలకించవయ్యదేవ * ముఖ్యసాంఖ్యతొండమున్
నిరంతరంబురాళ్లఁరువ్వి * నిన్నుదల్చుచుండగా
వరంబులియ్యనిశ్చితమ్ము * వానిచెంతనుంటటన్
స్మరింతుగాచిరత్నజేయు * మాయుమామశ్వరా. 88

నితంబినీస్వరూపకీర్తి * నిచ్చియున్నగంగపై
మతంబునిల్పికాముకేళి * వగ్నజేసిదానిస
న్నుతించనీశిరంబునన్ను * నోజ్ఞవృత్తిదాల్చవా
మదిందయారసంబుజూపు * మాయుమామహేశ్వరా. 89

జపంబునీదుపాదపంక * జాతమంచుసన్నుతుల్

కపాలధారి నేనుజేయు * కర్మకాండయుంగొనకున్
పాపంబుశిరపాదమందు * దీర్చుమప్పగించెదన్
కపర్దిగావులోకనాథ * కాయుమామహేశ్వరా. 90

కుటుంబరక్షకుండవంచు * కూర్మితోడగొల్తునీ
కుటుంబినీయుతంబుగాను * కోర్కెదీర్చిబ్రోవుమీ
దిటంబుమీకథారసంబు * దీపగ్రోలెదన్మదిన్
కటాక్షముంచులోకనాథ * కాయుమామహేశ్వరా 91

శరణ్యలోకనాథకావు * శర్వపార్వతీప్రియా
శరణ్యభక్తలోలబ్రోవు * శారదాంబసన్నుతా
శరణ్యగాచిరక్షజేయు * సాంబచంద్రశేఖరా
స్మరింతుగాచిరక్షజేయు * మాయుమామహేశ్వరా. 92

నమఃపురారిశైలవాస * నారదాదివందితా
నమఃకరీంద్రచర్మధార * నాకవాససన్నుతా
నమఃశుభాంగనాగకేశ * నందివాహయీశఓం
నమఃశివాయబ్రోవుమయ్య * నన్నుమామహేశ్వరా. 93

భజేమురారిమిత్రభక్త * పాలనాగకుండలా
భజేధనేశమిత్రపాత్ర * పాపనాశశంకరా
భజేమునీంద్రచిత్తభృంగ * పావనాత్మయంచునిన్
భజింతునన్నుగావులోక * పాయుమామహేశ్వరా 94

భగాక్షభేదసర్వలోక * పాలభర్గపాహిమాం
జగత్త్రయాది సృష్టికృత్య * సర్వరూపపాహిమాం
జగత్త్రయాదిరక్షయంచు * సన్నుతింతునిన్ననే
నగేంద్రచాపగావవయ్య * నన్నుమామహేశ్వరా. 95

జయామఖారికాలకంఠ * సప్తజిహ్వలోచనా
భయాపహారిశూలపాణి * భక్తపాపసంహరా
గయాసురారిమిత్రపాల * కాలకాలశంకరా
స్మయంబులేకగొల్తుగావు * మాయుమామహేశ్వరా. 96

విరించిహంసయైసురేశ * విష్ణుఘోణియైజనన్

శిరంబునం గ్రుఘిగానలేక * చిక్కునొందియుండగా
సురేంద్రశేషులెన్నవిష్ణు * జూడనెంతవారునే
స్మరింతుగానిరక్షజేయు * మాయుమామహేశ్వరా 97
విధాతసృష్టికర్తగాను * విష్ణురక్షణయ్యగా
విధించిసంహరింపకర్త * వీవునన్ త్రిమూర్తివై
ప్రధానలోకమేలినావు * ప్రస్తుతింపశక్యమున్
మదిన్ దయారసంబుజూపు * మాయుమామహేశ్వరా. 98
విరించితాళమున్ మృదంగ * విష్ణుశౌరియింద్రుడున్
కరంబువేణువాణివీణ * కంజవాసిగీతమా
దరంబుతోడవాదమొంది * తాండవింపవాథవా
స్మరింతుమిమ్మురక్షజేయుమా * యుమామహేశ్వరా 99
శిరోద్వయంబుగష్యహింసు * జిహ్వానేత్రసంఖ్యయున్
కరంబులున్ సహస్రసంఖ్య * కాళ్ళురెండునాల్గులున్
శరీరమేకమత్తులగ్ని * సాంఖ్యసాఖ్యమూర్తిగా
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా. 100
కరంబురాత్రిభాగమందు * కార్తికంబునందునే
వరంబులిడనోతుసోమ * వారవందనోమునన్
పురారిశర్వలయ్యాశయంచు * బూజజేసిఘోరముల్
శిరంబునందుదాల్తుగావు * శ్రీయుమామహేశ్వరా 101
గిరీంద్రచాపభంగవాల * శిల్యమాలినందితా
పురారికార్తికేయముఖ్య * పూపదంతభేదనా
భరించలేనుపాపరాసి * బటిస హరింపుమీ
స్మరింతుభక్తపాలకావు * మాయుమామహేశ్వరా. 102
గజాసురారిమిమ్ముదల్చి * కణ్వముఖ్యసన్మునుల్
అజాండుపుండరీకలోచ * నాన్యులైనదేవతల్
అజస్రమున్ నినున్ నుతించి * యార్యులైరిభక్తిచే
భజింతునమ్మగాభ్రులోక * పాయుమామహేశ్వరా. 103
ప్రకాశరూపమీపదంబు * భావమందునిల్పుచున్

త్రికాలమందుమిమ్మునన్ను * తించుభక్తవంద్యులన్
విశారదబోధజెందఁదేను * వింతమీచరిత్రమా
మకాభిరక్షజేసికావు * మాయుమామహేశ్వరా. 104
నిరంజనేశనిర్వికార * నిర్మలాత్మనిన్నునా
తరంబె ప్రస్తుతింపముక్తి * దాతదానపోషకా
పురాకజన్మమాదిగాను * బుట్టియున్నపాపముల్
భరించలేనుగావులోక * పాయుమామహేశ్వరా 105
భవాబ్ధిమీపదంబుగొల్వ * భక్తితోడమీకథల్
రవిప్రకాశపంచచామ * రంబులన్రచించితిన్
కవిత్వదోషశబ్దదోష * కావ్యసంధిదోషముల్
శివాక్షమించుకర్తవీవు * శ్రీయుమామహేశ్వరా. 106
ధరిత్రిపంచచామరాలు * ధన్యులెన్నవ్రాసినన్
స్మరించినట్టివారికెల్ల * సంతతంబుమేల్కురుల్
శిరుల్ మహోన్నతంబుగాను * శీఘ్రమొందజేసిను
స్థిరంపుమోక్షమియ్యవయ్య * శ్రీయుమామహేశ్వరా. 107
ఉమహేశ్వరాయటంచు * నుర్వియందుమీకథల్
ఉమాప్రసన్నపంచచామ * ఉరాప్రబంధపద్యముల్
యమూల్యవృత్తినాటరెన్ని * దప్పగింతుభక్తిచే
మిమున్భజింతునన్నుగావు * మీయుమామహేశ్వరా. 108
సుహావళంబివర్షమందు * సొంపుగుల్కకార్తికా
ప్రహేళికావినీలపక్ష * పంచమిన్ప్రపత్తిచే
సహాయముఖ్యపండితేంద్ర * సమ్మతిన్రచించితిన్
మహేంద్రవంద్యనన్నుగావు * మాయుమామహేశ్వరా. 109

శ్రీయుమామహేశ్వరశతకము
సంపూర్ణము

ఇదియు సంస్కృతాంధ్రగ్రంథములు వలయువారు మాపేర వ్రాసిన బడయుదు
రాజమహేంద్రవరము.

కోలా అప్పలనరసింహులు బ్రదర్సు.